

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 25-1-2026 పేజీలు : 15

## కమీషనర్ అంబర్ కిశోర్ ఝా ఎదుట
# 8 మంది మావోయిస్టుల లొంగుబాటు

7 లో..

### లొంగిపోయిన వారికి పునరావాస పథకాలన్నీ అమలు చేస్తాం : పోలీస్ శాఖ స్పష్టం

ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి),జనవరి 24:
నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకాలు, పోలీస్ శాఖ చూపుతున్న ఆదరణపై నమ్మకంతో కుటుంబాలతో ప్రశాంత జీవితం గడపాలనే సంకల్పంతో వీరు లొంగుబాటుకు ముందుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. లొంగిపోయిన ఎనిమిది మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-తెలంగాణ



# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు
### 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి ఖరారు

4 లో..

కరీంనగర్ టౌన్, జనవరి 24( ప్రజాజ్యోతి) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూరు) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి పేరును ఖరారు చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో అల్గునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల సమ్మతితో గోపు మల్లారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.



## ప్రభుత్వ విద్యార్థుల ధైర్యం
# ఆత్మవిశ్వాసం అభినందనీయం

7 లో..

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 24( ప్రజాజ్యోతి)
"టెడ్ ఎడ్ టాక్స్"లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టతరమైన అంశాలను ఎంచుకొని అనర్గళంగా మాట్లాడారని, వారి ఆత్మవిశ్వాసం, ధైర్యం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పాఠశాల విద్యా శాఖ, పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలోలో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్ టాక్స్) మాట్లాడడానికి శిక్షణను ఇస్తున్నారు.ఇందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పిహెచ్ఎస్, రుద్రారం నుంచి 10వ తరగతి చదువుతున్న పి.ప్రణయ, కె.జి.బి.వి, కరీంనగర్ నుంచి

## అన్నదాతలను కడుపులో పెట్టుకొని
# కాపాడుకుంటాం..

- చొప్పదండి నియోజకవర్గం వాటర్ హబ్ గా తీర్చిదిద్దుతాను
- చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు కాపాడుకుంటాం
- జనవరి మాసంలోనే పంటలకు సాగునీరు విడుదల
- నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



5 లో..

# గూడెం గ్రామంలో అంగన్వాడి విద్యార్థులకు స్కూల్ డ్రెస్సుల పంపిణీ

## నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



ముస్తాబాద్, జనవరి 24 (ప్రజాజ్యోతి): గూడెం గ్రామంలోని మడల్ అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ తాటిపల్లి శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసేలా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధి దిశగా పాలకవర్గం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపల్లి శంకర్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్‌లో ఆటల పోటీలు

కోనరావుపేట, జనవరి 24 (ప్రజాజ్యోతి):



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కోనరావుపేట మండలం నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మల్లేశం ఆధ్వర్యంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం పోటీలను ప్రారంభించారు. పరుగు పందెం, లాంగ్ జంప్, కబడ్డీ, కోకో వంటి క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సనుగుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం



వేములవాడ, జనవరి 24 (ప్రజాజ్యోతి) చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ మహిళా ఔన్నత్యం, స్త్రీ గొప్పతనం, బాలికల కర్తవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై సమాజంలో అవగాహన పెంపొందించడమే ఈ దినోత్సవ లక్ష్యమని తెలిపారు. బాలికల సాధికారతే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, బాల్యవివాహాలు, లింగవివక్ష వంటి దుష్ప్రవర్తనలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాలికల అభివృద్ధికి అందరూ సహకరించి, వారికి గౌరవం, భద్రత కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్ప, నవ్య, మాధవి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు



ముస్తాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఆవునూరు గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవి , తుర్కపల్లి గ్రామ సర్పంచ్ రోడ్డ భాగ్యమ్మ భాను , రామలక్ష్మణపల్లె గ్రామ సర్పంచ్ ఎల్లవ్వ ఎల్లయ్య సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయిలోనూ రాణించి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, స్ఫూర్తి పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడం మనోహర్ , ఆవునూరు గ్రామ ఉపసర్పంచ్ నక్కల రాజు , ఆవునూరు, తుర్కపల్లి, రామలక్ష్మణపల్లె గ్రామాల సెక్రటరీలు, ఉపసర్పంచులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థినీ-విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# యువత కోసం యువ మండల్ వికాస్ అభియాన్




చొప్పదండి జనవరి 24 (ప్రజాజ్యోతి): గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ కరీంనగర్, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చొప్పదండి ' వారి ఆధ్వర్యంలో "యువ మండల్ వికాస్ అభియాన్" కార్యక్రమాన్ని 5 రోజులలో 50 గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎంపీడీఓ కార్యాలయంలో యువజన సంఘాల నాయకులకు యూత్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కరీంనగర్ డివైఒ వెంకట రాంబాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యం అని తెలిపారు. ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాల్లో నూతన సంఘాలను ఏర్పాటు చేసి, వారిని మై భారత్ కరీంనగర్ " ఉమ్మడి కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆర్గనైజర్ చల్లా అనూష్, నవతరం యూత్ అధ్యక్షుడు కల్లెం మనీష్ రెడ్డి, జాగిరి సాయి గణేష్, చల్లా అచ్యుత్,బుర్రమనోహర్,రాజేందర్,కొత్తూరి రమేష్,కొత్తూరి సాగర్,మెట్పల్లి సాగర్, సంబోజి సాయి కుమార్,ఆకాశ్,మధు తదితరులు పాల్గొన్నారు

# టీబీ ముక్త్ భారత్ అభియాన్'

## 120 మంది క్షయ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ



ముస్తాబాద్, జనవరి 24( ప్రజాజ్యోతి): పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముస్తాబాద్ మండల వైద్యాధికారిణి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ యూనిట్ గంభీరావుపేట క్లస్టర్ పరిధిలోని 120 మంది క్షయ వ్యాధి బాధితులకు ఫుడ్ బాస్కెట్లు పంపిణీ చేశారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా, క్షయ వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకునేందుకు సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. రజిత పిలుపు మేరకు ముస్తాబాద్?కు చెందిన పీపుల్స్ హాస్పిటల్ డా. శంకర్ 60 మంది, అలాగే ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్ డా. సత్యనారాయణ మరో 60 మంది క్షయ వ్యాధి బాధితులను ఆరు నెలల పాటు న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అఫీజ మాట్లాడుతూ, ప్రతి నెలా ఒక్కో లబ్ధిదారునికి రూ. 600 విలువైన బియ్యం, పప్పు, నూనె, పల్లి, గుడ్లు, ప్రోటీన్ పౌడర్ వంటి పోషకాహారం అందజేస్తామని తెలిపారు. పోషకాహారం ద్వారా క్షయ వ్యాధిని త్వరగా నయం చేయవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీబీ యూనిట్ సూపర్వైజర్ మహిపాల్ ( ఎస్ టి ఎస్ ), టీబీ నోడల్ ప్రసాద్, పి హెచ్ ఎన్ జ్యోతితో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోతుగల్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముస్తాబాద్, జనవరి 24 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో1 ఒక లక్ష 27 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, పేద, అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమేని రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిగారి శ్రీనివాస్, తోట ధర్మేందర్, మామిండ్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కేసుగాని చంద్రమౌళి, రమేష్ రావు, వెంకటేష్, హరిబాబు, శ్రీనివాస్, దేవయ్యతో పాటు గ్రామ కుల ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్నారి సాత్వికకు పాలకవర్గం ఆర్థిక సహాయం

**ఎల్లారెడ్డిపేట, జనవరి 24 (ప్రజాజ్యోతి):**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి సాత్వికకు వెన్నుపూస ఆపరేషన్ నిమిత్తం గ్రామ పాలకవర్గం ఆర్థిక సహాయం అందించింది. శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి చేతుల మీదుగా చిన్నారి తల్లిదండ్రులు మిడిదొడ్డి భాగ్య, మల్లేశంకు రూ.6,500 నగదు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సంతోష్, జక్కుల మహేందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ స్టాండ్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్సుల తనిఖీ

**కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజాజ్యోతి):**



నేషనల్ రోడ్ సేఫ్టీ మాసోత్సవాల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ కరీంనగర్ ఆర్టీసీ బస్ స్టాండ్?ను సందర్శించి, ఆర్టీసీ బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సుల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల భద్రత దృష్ట్యా ప్రతి ఆర్టీసీ బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు తప్పనిసరిగా ఉండాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సుల్లో కాటన్, రోలర్ బ్యాండేజ్, డ్రెస్సింగ్ ప్యాడ్స్, పావిడిన్ అయోడిన్, ఓఆర్?ఎస్ ప్యాకెట్లు, పారాసిటమోల్ ట్యాబ్లెట్లు, అడ్హెసివ్ ప్లాస్టర్, సర్జికల్ గ్లౌజులు వంటి ప్రాథమిక వైద్య సామగ్రి ఉండాలని స్పష్టం చేశారు. ప్రయాణ సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే ప్రాథమిక చికిత్స అందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆర్టీసీ మేనేజర్?కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రయాణికుల ప్రాణ భద్రతకు రోడ్ సేఫ్టీ నిబంధనల అమలు అత్యంత కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓ-ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన కొత్తగట్టు శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆలయం



**శంకరపట్నం,జనవరి 24 (ప్రజా జ్యోతి)**

శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామంలో వెలసిన శ్రీ మత్స్య గిరింద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుంచి ప్రారంభమై ఫిబ్రవరి 8 వరకు కొనసాగనున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి కందుల సుధాకర్, ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మురళీధరాచార్యులు, యజ్ఞకులు చిమిరాల రామకృష్ణమాచార్యులు మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

# తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**తిమ్మాపూర్,జనవరి 24 (ప్రజాజ్యోతి)**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పీఓ--ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా కలిసి తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, అవుట్?పేషెంట్ రిజిస్టర్, ఎన్‌సీడీ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్‌తో పాటు పిల్లల వ్యాధి నిరోధక టీకాల నిల్వ ఉంచే ఐఎల్ఆర్?ను పరిశీలించి, రోజువారీ ఉష్ణోగ్రత నమోదు వివరాలను తనిఖీ చేశారు. ఇన్?పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న గర్భిణీ మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆమె ఎంసీపీ కార్డును పరిశీలించారు. అలాగే అవుట్‌పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పీహెచ్సీలో డెలివరీలను పెంచాలని, గర్భిణీల చెకప్?లు మరింత సమర్థంగా నిర్వహించాలని, అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలని సూచించారు. 13 సంవత్సరాల పైబడిన వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసి, రీ-స్క్రీనింగ్‌ను 100 శాతం పూర్తి చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను కూడా పరిశీలించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పీఓ--ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, తిమ్మాపూర్ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్జీవోల డైరీ ఆవిష్కరణ



**కరీంనగర్ టౌన్,జనవరి 24( ప్రజాజ్యోతి)**

స్థానిక కలెక్టరేట్?లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్?లో శుక్రవారం తెలంగాణ ఎన్జీవోల సంఘం, కరీంనగర్ జిల్లా డైరీ--2026ను గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఉద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ డైరీ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఉద్యోగులకు అవసరమైన ముఖ్యమైన జీవోలు, జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపు వివరాలు, మీడియా మరియు ప్రెస్?కు సంబంధించిన ముఖ్యమైన ఫోన్ నంబర్లను ఒకే డైరీలో పొందుపరచడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి సమగ్ర సమాచారంతో కూడిన డైరీ ఉద్యోగులకు దోహదపడుతుందని పేర్కొంటూ తెలంగాణ ఎన్జీవోల సంఘం నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవిక్ గౌడ్, రూరల్ కార్యదర్శి కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి అంబటి నాగరాజు, జిల్లా నాయకులు శారద, సబిత, హరిప్రియ, సుస్మిత, సరిత, శైలజ, స్వర్ణలత, సూర్యకామ, సతీష్, బాస, పవన్ కుమార్, హర్మీందర్ సింగ్, ఎండి అస్గర్ అలీ, కరుణాకర్, వెంకటరెడ్డి, దొంత రాజు, తాళ్ల నారాయణ, రాజేష్, ఎడ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై సర్పంచ్ దివ్య సుధాకర్ యాదవ్ చొరవ




**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో కొనసాగుతున్న విద్యుత్ సమస్యలపై ప్రజలకు తక్షణ పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి, విద్యుత్, పంచాయతీ సిబ్బంది పాల్గొని గ్రామ వీధుల్లో తిరుగుతూ విద్యుత్ స్తంభాలు విరిగిన ప్రాంతాలు, వంగిపోయిన పోల్స్, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యంగా పాతబడ్డ విద్యుత్ మౌలిక సదుపాయాల కారణంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, విద్యుత్ సమస్యల వల్ల ప్రజల దైనందిన జీవితం తీవ్రంగా ప్రభావితమవుతోందని, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో ప్రమాదకర స్థితిలో ఉన్న విరిగిన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చి, అవసరమైన చోట కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు. దీనికి స్పందించిన ఏఈ మహేందర్ రెడ్డి గ్రామంలో గుర్తించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, లైన్లను ప్రాధాన్యతతో సరిచేస్తామన్నారు. ప్రజాబాట కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల పరిష్కారాలు వేగంగా అమలు చేయవచ్చని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తూ, ఈ తరహా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన నగర పాలక సంస్థ కమీషనర్

**కరీంనగర్ టౌన్, జనవరి 24( ప్రజాజ్యోతి)**
సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో జరగబోయే వన దేవతల జాతరను పురస్కరించుకుని శనివారం ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో కలిసి రేకుర్తి సమ్మక్క సారలమ్మ గద్దెలను సందర్శించారు. వన దేవతలను ముందస్తుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వన దేవతల జాతర నగరపాలక సంస్థ ద్వారా చేస్తున్న ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. మొదటగా సమ్మక్క సారలమ్మ గద్దెలను పరిశీలించిజాతర పరిసర ప్రాంతాల్లో పర్యటించి చుదును చేసిన పార్కింగ్ స్థలాలను... మౌలిక సదుపాయాల కల్పనలో బాగంగా తాత్కాలిక మరుగు దొడ్ల ఏర్పాటుతో పాటు వివిధ దుకాణ సముదాయాల ఏర్పాటుకు స్థలాలను స్థలాలను తనిఖీ చేసి పరిశీలించారు. వన దేవతల జాతర నిర్వహణ లో చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది కి పలు సలహాలు, సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ....సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రాదాయానికి ప్రతిక అన్నారు. నగరపాలక సంస్థ పరిదిలోని రేకుర్తి, బొమ్మకల్ ప్రాంతాల్లో జరిగే వన దేవతల జాతర నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు వన దేవతల దర్శనానికి వచ్చే భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నామని... ఆ దిశగా అధికారులకు ముందస్తు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రస్తుతం రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర పరిసరాల్లో ఏర్పాట్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పార్కిగ్ స్థలాల చదును



చేయడంతో పాటు గుంతలు ఉన్న చోట స్టోన్ డస్ట్ పనులు చేయడం జరిగిందన్నారు. వచ్చే భక్తుల కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. విద్యుత్ సౌకర్యం, త్రాగు నీటి సౌకర్యం, లైటింగ్, తాత్కాలిక మరుదొడ్ల ఏర్పాటు, ప్రత్యేక పారిశుధ్యం, వన దేవతల దర్శనానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి క్యూలైన్లు, మెడికల్ క్యాంపు, భద్రతా చర్యలు తదితర అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీస్కుంటున్నామని అన్నారు. ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని తెలిపారు. అంతే కాకుండా సమ్మక్క సాలమ్మ గద్దెల వద్ద కూడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. జారతలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించామన్నారు. మూడు రోజుల పాటు ఘనంగా జరిగే వన దేవతల జాతరకు నగరపాలక సంస్థ ద్వారా భారీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భక్తులు ప్రశాంత వాతావరణం లో అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకొవాలని పిలుపు నిచ్చారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు**

**8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి ఖరారు**



**కరీంనగర్ టౌన్, జనవరి 24( ప్రజాజ్యోతి)**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ (అల్గునూరు) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోపు మల్లారెడ్డి పేరును ఖరారు చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో అల్గునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల సమ్మతితో గోపు మల్లారెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, నాయకులు–కార్యకర్తల మధ్య అభిప్రాయ భేదాలు సహజమేనని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో వాటిని పక్కనపెట్టి పార్టీ ఖరారు చేసిన అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని సూచించారు.ఎమ్మెల్యేగా తాను ఇప్పటి వరకు అల్గునూరు గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.3 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. 8వ డివిజన్?లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి పనులు తీసుకురావడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గోపు మల్లారెడ్డి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా నిలుస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఆయన గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అన్నమనేని నర్సింగరావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కంది లక్ష్మీనారాయణ గౌడ్, జాప ప్రశాంత్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, తోర్తి అరవింద్, చిందం కిస్టయ్య, కంబాల లింగయ్య, పురంశెట్టి అనోహర్, కాతా కొమురయ్య, ముంజ శ్రీకాంత్, ముంజ రాములు, ఐతం మహేష్, కొమ్మ శ్రీనివాస్, మహేష్ యాదవ్, వీణెంక రవీందర్, సిల్లా రాములు, కుమార్, వినోద్, జంపయ్య, సాజిద్, కిరణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు**
8వ డివిజన్ (అల్గునూరు)కు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ మెహరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెహరాజ్‌తో పాటు ఎండీ అశ్రఫ్ అలీ, ఎండీ నవీద్, ఇమ్మాజ్ అహ్మద్‌లకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో బీసీ నేతల చేరికలు

**కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ నగరంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి 39వ డివిజన్ బీసీ నాయకులు అధికారికంగా చేరారు. ఈ కార్యక్రమం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నగర శాఖ అధ్యక్షుడు కొక్కిరాల సత్య రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కన్వీనర్ అంబటి జోజి రెడ్డి తెలంగాణలో భవిష్యత్తులో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని అధికారంలోకి తీసుకువెళ్లే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆయన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో పార్టీ కార్యాలయం వద్ద నగరపాలక సంస్థ 39వ డివిజన్ బీసీ నేతలు, స్థానిక కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ చేరికల ద్వారా పార్టీకి శక్తివంతమైన స్థానిక ఆధారం ఏర్పడుతుందని, భవిష్యత్తులో రాజకీయ విజయం సాధించడానికి ఇది కీలకమని పార్టీ నేతలు భావిస్తున్నారు.ఈ కార్యక్రమం రాష్ట్రం మొత్తం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యకర్తలకు ఒక ప్రేరణగా నిలిచింది.

## క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు అందజేత

**మాజీ ఎంపీపీ, సర్పంచ్**

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 24 (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో. నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సర్పంచ్ రేకుల జ్యోతి. రఘుల చేతుల మీదుగా శనివారం రోజున. బహుమతులను అందజేశారు మొదటి బహుమతి మద్దికుంట టీంకు 10,000 వేలు ద్వితీయ బహుమతి నాంసాన్ పల్లెకు ఐదువేల రూపాయలను. బహుమతులుగా. అందజేశారు. ఉప సర్పంచ్ మేడి అశోక్. మాజీ సర్పంచ్లు మాదాసి సతీష్. ఈద.సత్యనారాయణ రెడ్డి.క్రీడాకారులు గ్రామ పాలకులు. తదితరులు పాల్గొన్నారు.

## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరికలు..

**కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజాజ్యోతి)**



వనపర్తి జిల్లా లోని పెబ్బేరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌని బుచ్చారెడ్డి,గౌని రంగారెడ్డిలు కరీంనగర్ లోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి సమక్షంలో అలిండియా ఫార్వర్డ్ బ్లాక్ లో చేరారు. జోజిరెడ్డి వారికీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్బంగా జోజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో భవిష్యత్తులో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.. బుచ్చారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ని వనపర్తి జిల్లాలో బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## పందిళ్ళ గ్రామపంచాయతీ భావన ప్రహరీ గోడ పనులు ప్రారంభం

**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 24 (ప్రజాజ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ గ్రామ పంచాయతీ భవన ప్రహరీ గోడ నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. సర్పంచ్‌మిట్టపల్లి కొమురయ్యలు శనివారం రోజున. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జన వీణ సదయ్య.మాజీ సర్పంచులు మాదాసి సతీష్.శంకరయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రావి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత



**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి ప్రభుత్వం నాలుగు ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేయగా, ఆయా ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ లబ్ధిదారులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నిరుపేద కుటుంబాలకు భద్రమైన నివాసం లభిస్తుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని, నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి ఇళ్లను పూర్తిచేసుకునేలా లబ్ధిదారులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ యాసం సతీష్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పందుల సోము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పొన్నం తిరుపతి, గొల్లపల్లి రాజమల్లు, ఈదునూరి విజయ, పోలు రమేష్?తో పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లి గ్రామంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**తంగళ్ళపల్లి జనవరి 24(ప్రజా జ్యోతి)**



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య మరియు పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యం లో 2 ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్ 2026 గ్రామ పంచాయతీ స్థాయి క్రీడల పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సిరిసిల్ల వంశీ,వార్డ్ మెంబర్లు షెంషూర్,రమేష్,వినోద,ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యులు రాజేష్, టీచర్ స్రవంతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు,కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,గడ్డమీది శ్రీనివాస్,సుంచుల కుమారస్వామి,కిషన్,గుగ్గిళ్ళ శ్రీనివాస్,సునీల్, దేవదాస్, మహేష్,మధు,శరత్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ పూర్మని మంజుల లింగారెడ్డికి ఆహ్వానం

**తంగళ్ళపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):**



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరకు మాజీ జడ్పీటీసీ పూర్మని మంజుల లింగారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఆలయ చైర్మన్ కాడరీ రాంరెడ్డి, మండేపల్లి సర్పంచ్ గాథగొని సాగర్, కాంగ్రెస్ జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.దఅనంతరం మాజీ జడ్పీటీసీ పూర్మని మంజుల లింగారెడ్డి సర్పంచ్ సాగర్‌ను, ఆలయ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# విజయవంతమైన శాతవాహన మెగా ఉద్యోగ మేళా

### ప్రతి సంవత్సరం నిర్వహిస్తాం : ఆచార్య ఉమేశ్

**కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజాజ్యోతి)** శాతవాహన విశ్వవిద్యాలయంలో మెగా ఉద్యోగ మేళా విజయవంతమైనదని ఉపకులపతి ఆచార్య యు. ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ తెలిపారు. శాతవాహన వర్సిటీ-నిపుణ హ్యూమన్ డెవలప్మెంట్ సొసైటీ కలిసి జనవరి 24న ఉదయం 9 గంటలకు విశ్వవిద్యాలయంలో రిజిస్టర్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఉద్యోగ మేళాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆకునూరి మురళి, చైర్మన్, తెలంగాణ విద్యా కమిషన్, మేళాను ప్రారంభించి మాట్లాడుతూ నిరుద్యోగులు నైపుణ్యాలు పెంచుకోవాలని, సమాజంలోని పరిస్థితులకు అనుగుణంగా తమ విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని ఈ పోటీ ప్రపంచంలో ముందుండాలంటే ఎప్పటికప్పుడు తమ కంప్యూటర్ పరిజ్ఞానంపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉద్యోగమేళా ఆకర్షించడం చదువుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగపడు తుందని ప్రతి సంవత్సరం ఉద్యోగమేలాను కొనసాగించి విశ్వవిద్యాలయ పరిధిలోని విద్యార్థి విద్యార్థులకు మరియు జిల్లాలో ఉన్న నిరుద్యోగులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, విద్యార్థులు విశ్వవిద్యాలయంలో చేరిన తర్వాత ఉద్యోగంతో బయటికి వెళ్తే బాగుంటుందన్న ఆలోచనతో ఈ ఉద్యోగం ఎలాలను ఏర్పాటు చేస్తున్నామని ముందు ముందు మరిన్ని కంపెనీలను ఆహ్వానించి ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ ఉద్యోగమేళాలో దాదాపు 821మందికి పైగా నిరుద్యోగులు పేరు నమోదు చేసుకుని మౌఖిక ఇంటర్వ్యూలకు హాజరు కాగా దాదాపు 247మందిని




సంక్షిప్త జాబితా కు ఎంపిక చేసి 198 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఈ మనోహర్ మాట్లాడుతూ ఈ ఉద్యోగమేళా వల్ల నిరుద్యోగులు ఏ రంగాలలో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉన్నాయో తెలుసుకొని ఆయా రంగాలలో నైపుణ్యాలను పెంచుకొంటారన్నారు. ఓఎస్డిటీ టూ వీసీ డాక్టర్ డి హరికాంత్ మాట్లాడుతూ ఈ ఉద్యోగమేళా వలన గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు లభించడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె పద్మావతి, ఆచార్య సుజాత, డాక్టర్ శ్రీరంగప్రసాద్, ఆచార్య వరప్రసాద్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ జాఫర్, డాక్టర్ మునవర్, డాక్టర్ హుమేరా, డాక్టర్ జయంతి, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, నిపుణ మానవ అభివృద్ధి సంస్థ, హెచ్ ఆర్ కో అసోసియేట్స్ అనూష రెడ్డి, కార్తీక్ పార్లపాటి సమన్వయంతో 67 కు పైగా సంస్థలు విచ్చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.

# అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

**చొప్పదండి నియోజకవర్గం వాటర్ హబ్ గా తీర్చిదిద్దుతాను**

**చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు కాపాడుకుంటాం**

**జనవరి మాసంలోనే పంటలకు సాగునీరు విడుదల**

**నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**గంగాధర జనవరి 24(ప్రజా జ్యోతి)** చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టి కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు శనివారం నీటిని విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులతో కలిసి రిజర్వాయర్ పంపుల వద్ద ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు చేసి గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలో చివరి మడి వరకు సాగునీరు అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జనవరి మాసంలోనే సాగు నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో పంటలకు నీళు అందించాలని ధర్నాలు, రాస్తారోకాలు చేస్తే అక్రమ కేసులు పెట్టి, అర్ధరాత్రి అరెస్టులు చేశారని గుర్తు చేశారు. రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరిగోస పెట్టారని గుర్తు చేశారు. మార్చి నెల కంటే ముందు నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గాన్ని వాటర్ హబ్ గా మార్చుతామని స్పష్టం చేశారు. నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. ఇప్పటికే రూ లో. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు. రానున్న రోజుల్లో 20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. సంబంధిత భూసేకరణ పనులను వేగవంతం చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను కోరగానే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు వారి జలాలను విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు , సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు దీకొండ బాబ లక్ష్మి మధు,ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రేండ్ల శ్రీనివాస్,బారరాజు ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బిర్ల ఆనంద్, తిరుపతి, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య,సాగి అజయ్ రావు, బుర్గు గంగన్న రోమాల రమేష్, రైతులు పాల్గొన్నారు.

# చొప్పదండిని బిజెపికి అప్పగించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి**

**బిజెపితోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం**

**ప్రజలంతా బిజెపి వైపే చూస్తున్నారు**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చొప్పదండి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. చొప్పదండి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగావ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంచేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ 15 వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే పట్టణాలను అమృత్ స్కీం లలో చేర్చిందని , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వా నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని, కరీంనగర్ స్మార్ట్ సిటీ కి వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. మున్సిపాలిటీల, పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ సహాయ సహకారాలతో, కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. కరీంనగర్లోని మున్సిపాలిటీలపై, కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చేపూరి సత్యనారాయణ, రాష్ట్ర కిషన్ మూర్చ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ , పట్టణ బిజెపి నాయకులు గుండేటి వెంకటరమణ, రాజన్నల రాజు, సంగ నరేష్, జిట్టా కుమార్, గుండేటి శివ, సంబోజీ సాయి , వడ్లూరి సుధాకర్, సార్ల కనకయ్య, అనుకరి సాయికృష్ణ,గుర్రం సమర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ , తోట కోటేష్, గొల్ల గట్టయ్య, బిజెపి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాతినిధ్య సంఘంతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




**రామగిరి, జనవరి 23 (ప్రజాజ్యోతి) :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ప్రతినిధులతో శనివారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఎస్ఓటు జీఎం బండి సత్యనారాయణలతో పాటు యూనియన్ ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర ప్రతినిధులు పాల్గొని ఏరియాకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. సెంటినరీ కాలనీలో పాడైపోయిన నీటి బోర్ల మరమ్మత్తు, అంతర్గత రోడ్ల పునర్నిర్మాణం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీస్ కోసం సింథటిక్ పిచ్ ఏర్పాటు, సిహెచ్పికి వెళ్లే మట్టి రోడ్డును సీసీ లేదా బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయడం, ఉద్యోగులకు జాతీయ పండుగలు, సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి అవార్డులు ఇవ్వడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. అలాగే అడ్రియాల లాంగ్?వాల్ గనిలో దుమ్ము నియంత్రణకు వాటర్ స్ప్రింక్లర్ వ్యవస్థ, ఎఫ్?బీఎల్ ఆపరేటర్లకు ఎస్కావేషన్ గ్రేడ్, స్విమ్మింగ్ పూల్ కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, డ్రైనేజ్ ఏర్పాట్లు, ఓసీపీ-1, 2 గనుల్లో యంత్రాలకు వేసవికాలంలో ఏసీలు పనిచేసేలా చూడాలనే అంశాలను యూనియన్ ప్రతినిధులు ప్రస్తావించారు. ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ ఏరియా పరిధిలోని సమస్యలను సంబంధిత అధికారులతో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు, ప్రాజెక్ట్ అధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**వేములవాడ, జనవరి, 24:(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకటేశం,కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 300 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిక,వేములవాడ పట్టణనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంక టేశం శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో 300 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు..వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పికాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన పార్టీఅవమానపరిచిందని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగ. స్వామి, పులకం రాజు,చంద్రగిరి. శ్రీనివాసగౌడ్,కాంగ్రెస్నాయకులుపాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యుడు బూర సదానందం**



**వేములవాడ, జనవరి 24 (ప్రజాజ్యోతి):** వేములవాడలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో డిటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు బూర సదానందం క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011కు ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం. చక్రపాణి, నాయకులు దశరథం, పర్శరాములు, విష్ణుప్రసాద్, శ్రీనివాస్, రజిత తదితరులు పాల్గొన్నారు.

## బాబు సింగ్ నాయక్ తండ పాఠశాలకు అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలి



**ఎల్లారెడ్డిపేట, జనవరి 24 (ప్రజాజ్యోతి):** వీర్నపల్లి మండలంలోని బాబు సింగ్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ ప్రైమరీ స్కూల్‌లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని గ్రామపంచాయతీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో ప్రస్తుతం 28 మంది విద్యార్థులు ఉండగా, ఒకే ఒక్క ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయుడు శ్రీనివాసులు తిరిగి తన స్వస్థలానికి వెళ్లడంతో, పాఠశాలలో ఒక్క ఉపాధ్యాయుడే మిగిలారని, 18 సబ్జెక్టులను ఒకే టీచర్ బోధించడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని కోరుతూ గ్రామపంచాయతీ తరఫున వీర్నపల్లి మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఆర్?సీ సిబ్బంది శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గులోతు రమేష్ నాయక్, తండ పెద్దమనిషి లింగం నాయక్, మదర్ లాల్ నాయక్, లకావత్ శ్రీనివాస్ నాయక్, బాదావత్ పీరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తను చదివిన పాఠశాలకు తనవంతుగా సహాకారం..



**కొనరావుపేట: జనవరి. 24(ప్రజాజ్యోతి)** తను చదివిన పాఠశాలకు తనవంతుగా సహకారం చేసిన పాఠశాల పూర్వపు విద్యార్థి,ప్రస్తుత ఆదికార పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్. కోనరావుపేట మండలం నిమ్మపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి శ్రీనివాస్ పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ ఉండి ముందు పెద్ద గేటు ఉన్నది. కానీ స్కూల్ వెనుక అంగన్వాడీ స్కూల్ ను అనుకోని ఉన్న ప్రహరీ గోడ కు చిన్న మార్గం ఉండడంతో రాత్రి సమయంలో ఆ దారి ద్వారా స్కూల్ లోపలికి కొందరు వ్యక్తులు వచ్చి మద్యం సేవించి తలుపులు, కిటికీలు, ఫ్యానులు,మద్యం సీసాలు పాడేస్తున్నారని చెప్పడంతో స్పందించిన శ్రీనివాస్ తన స్వంత డబ్బులతో నూతన గేటు చేయించి స్కూల్‌కి, అందజేయడంతో ఉపాధ్యాయులు గ్రామస్తులు శ్రీనివాస్, కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విద్యార్థుల ధైర్యం, ఆత్మవిశ్వాసం అభినందనీయం

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి







**కరీంనగర్ బ్యూరో, జనవరి 24( ప్రజాజ్యోతి)**
“టెడ్ ఎడ్ టాక్స్”లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టతరమైన అంశాలను ఎంచుకొని అనర్గళంగా మాట్లాడారని, వారి ఆత్మవిశ్వాసం, ధైర్యం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. పాఠశాల విద్యా శాఖ, పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టెడ్ ఎడ్ టాక్స్ ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య ఒప్పందంలోలో భాగంగా పారమిత విద్యాసంస్థలు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అంతర్జాతీయ వేదికపై (టెడ్ ఎడ్ టాక్స్) మాట్లాడడానికి శిక్షణను ఇస్తున్నారు. ఇందులో భాగంగా శిక్షణ పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆసక్తికరమైన అంశాలపై వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి ఆకట్టుకున్నారు. జడ్పీహెచ్ఎస్, రుద్రారం నుంచి 10వ తరగతి చదువుతున్న పి.ప్రణయ, కె.జి.బి.వి, కరీంనగర్ నుంచి 10వ తరగతి చదువుతున్న వి.ప్రణతి, జడ్పీహెచ్ఎస్, కొత్తపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న ఉమెరా అంజుమ్, టి.జి.యం.యస్ ఎలగందల్ నుంచి 10వ తరగతి చదువుతున్న డి. శ్రీజ, జడ్పీహెచ్ఎస్ వెన్నంపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న యం.సహజశ్రీ, జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి నుంచి 10వ తరగతి చదువుతున్న కె. సమన్విత, జడ్పీహెచ్ఎస్ నుస్తులాపూర్ నుంచి 10వ తరగతి చదువుతున్న శారిఖా సనోబర్ కరీం, జడ్పీహెచ్ఎస్ వావిలాల నుంచి 9వ తరగతి చదువుతున్న యస్ జస్వంత్, పారమిత విద్యాసంస్థలో 9వ తరగతి చదువుతున్న నిత్యశ్రీ, 8వ తరగతి చదువుతున్ననాగ క్రితిక తమ టెడ్ టాక్స్ తో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే, పారమిత విద్యాసంస్థ ల అధినేత ప్రసాదరావు,విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కమీషనర్ అంబర్ కిశోర్ ఝా ఎదుట

# 8 మంది మావోయిస్టుల లొంగుబాటు

### లొంగిపోయిన వారికి పునరావాస పథకాలన్నీ అమలు చేస్తాం : పోలీస్ శాఖ స్పష్టం

**ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి),జనవరి 24:**
నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకాలు, పోలీస్ శాఖ చూపుతున్న ఆదరణపై నమ్మకంతో కుటుంబాలతో ప్రశాంత జీవితం గడపాలనే సంకల్పంతో వీరు లొంగుబాటుకు ముందుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. లొంగిపోయిన ఎనిమిది మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ స్థాయిల్లో క్రియాశీలకంగా పనిచేసినట్లు వెల్లడించారు. వీరిలో ఒకరు తెలంగాణకు చెందినవారు కాగా, మిగిలిన ఏడుగురు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంపుర్ గ్రామానికి చెందినవారని పేర్కొన్నారు. లొంగిపోయిన వారిలో ధర్మాజీ శ్రీకాంత్ (33) కోరియర్‌గా, పొడియం కాములు (30) మిలీషియా కమాండర్‌గా, ముడియం జోగ (25) సాంస్కృతిక ప్రచార విభాగంలో, కుంజం లక్కె (23) పార్టీ సభ్యురాలిగా, మోదం భీమ (30), కుంజం ఉంగా (28), ముడికం సుక్రం (25), ముడియం మంగు (50) మిలీషియా సభ్యులుగా పని చేసినట్లు పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ప్రకటనలో మాట్లాడుతూ, లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు



తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకాలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆయుధాలు, అజ్ఞాత జీవితం వీడి జనజీవన స్రవంతిలో కలవాలని అజ్ఞాత మావోయిస్టులకు పిలుపునిచ్చారు. యువత చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటోందని, మావోయిస్టు పార్టీలో రిక్రూట్మెంట్ దాదాపుగా పూర్తిగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన మావోయిస్టులు కూడా తమ గ్రామాలకు తిరిగి వచ్చి ప్రశాంత జీవితం ప్రారంభించాలని కోరారు. “పోరు వద్దు -ఊరు ముద్దు”, “ఆయుధాలను వీడి జనజీవనంలో కలవండి” అంటూ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, భీమేష్, ఆర్ఐ శేఖర్, ఆర్ఎస్ఐలు వెంకట్, శివ పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను కలిసిన కుర్మ సంఘ నాయకులు

**జగిత్యాల టౌన్, జనవరి 24,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన జగిత్యాల పట్టణ కుర్మ సంఘ నాయకులు సభ్యులు. జగిత్యాల బీరయ్య ఆలయ అభివృద్ధికి 5 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని



అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోరే గంగమల్లు అధ్యక్షులు పుల్ల మల్లయ్యా కార్యదర్శి మహేష్ కోశాధికారి పోచమల్లయ్య గట్టు రాజు మల్లికార్జున్, డిష్ ప్రసాద్ , కురుమ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డంపు యార్డును పూర్తి స్థాయిలో ప్రక్షాలన చేయాలి

### నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 24 (ప్రజాజ్యోతి)**



డంపుయార్డును పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం లో భాగంగా శనివారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులతో కలిసి బైపాస్ లోగల డంపింగ్ యార్డును సందర్శించారు. బయోమైనింగ్ ప్రక్రియలో భాగంగా నూతనంగా డంపుయార్డులో ఏర్పాటు చేసిన ఆధునాతన బయోమైనింగ్ యంత్రంను పరిశీలించారు. చెత్త రీ సైక్లింగ్ ప్రక్రియ నేపథ్యంలో నూతన బయోమైనింగ్ యంత్రం ట్రయల్ రన్ ప్రారంభించి... దాని పని తీరును పరిశీలించారు. చెత్త బయోమైనింగ్ లో యంత్రం మూడు విభాగాలుగా రీ సైక్లింగ్ చేస్తున్న విధానం, గంటకు ఎన్ని టన్నుల చొప్పున చెత్తను బయోమైనింగ్ చేస్తుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా చెత్తను వేగవంతంగా బయోమైనింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## తెలంగాణలో తొలి పీఎం-కుసుమ్ సోలార్ ప్రాజెక్ట్ గ్రిడ్ కు అనుసంధానం



**కోనరావుపేట, జనవరి.24(ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి 2 మెగావాట్ల పీఎం- కుసుమ్ సోలార్ ప్రాజెక్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకొని సమీప 33/11 కేవీ సబ్‌స్టేషన్ ధర్మారం వద్ద శనివారం సాయంత్రం ఎన్పీడీసీఎల్, రెడ్కో అధికారులు గ్రిడ్ కు విజయవంతంగా అనుసంధానం చేసి సాంకేతిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎస్ఈ రమేష్ బాబు , మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి పీఎం-కుసుమ్ పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పుష్కలమైన అవకాశాలు కల్పిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. రెడ్కో జిల్లా మేనేజర్ మనోహర్ ,మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం 95 మంది రైతులు ఈ పథకం కింద నమోదు చేసుకొని 125.9 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఎన్పీడీసీఎల్ సంస్థతో రైతులు 25 ఏండ్ల కొరకు పీపీఏ అగ్రిమెంట్లు చేసుకున్నారని, వారు ఉత్పత్తి చేసిన ప్రతీ యూనిట్ కు రూ.3.13 చొప్పున డిస్కం చెల్లిస్తుందని తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ నుండి రోజుకు సుమారు 4500 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, ఏటా 16 లక్షలకుపైగా జరిగే ఉత్పత్తి పై మొత్తం రూ.50 లక్షల ఆదాయం సమకూరుతుందని, ఒక మెగావాట్ ప్లాంటుకు రూ.3.5 కోట్లు ఖర్చు అవుతుందని, తమ పెట్టుబడి పదేళ్లలో వాపసు వస్తుందని చెప్పారు. అగ్రిమెంట్లు చేసుకున్న రైతులు త్వరితగతిన పనులు పూర్తి చేసి మార్చి నెలాఖరులోపు ఉత్పత్తి ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్కం డీఈ లు రాజం, చంద్రమౌళి, ఏడీఈ లు సుధీర్, శ్రీనివాస్, ఏఈ లు రవీందర్, రమేష్, రెడ్కో డీఏ మునీందర్, ఏడీవో లక్ష్మీకాంత్, జోటార్ ప్రతినిధి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క జాతరకు పటిష్టమైన బందోబస్త్

**- అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు : సీపీ అంబర్ కిషోర్ ఝా**



ఎన్టీపీసీ, (ప్రజాజ్యోతి), జనవరి 24: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరను శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం గోదావరి బ్రిడ్జ్ వద్ద సమ్మక్క-సారలమ్మ జాతర ప్రదేశాలను పోలీస్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. జాతర ప్రాంగణం, పరిసర ప్రాంతాలన్నింటిని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం సమ్మక్క, సారలమ్మ గద్దెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర విశేషాలను స్థానికులు, కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తుల సంఖ్యను అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేసిన భారీ గేట్లను మరొకసారి పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జాతర సందర్భంగా వాహనాలను పోలీసులు నిర్ణయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేయాలని భక్తులకు సూచించారు. పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ పర్యటనలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్?స్పెక్టర్ భీమేష్, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టెంపుల్ ఏఓ కాంతరెడ్డి, ఫౌండేషన్ బంగారి రాజయ్య, సింగరేణి శ్రీనివాస్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి..

**కాంగ్రెస్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం..**

**కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ టౌన్, జనవరి 24 (ప్రజాజ్యోతి) రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో ప్రజలంతా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్రావు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి 12 వ డివిజన్ భగత్ నగర్లో తిప్పారపు స్వప్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కరీంనగర్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు తాగునీరు తాగుతున్నారంటే జగపతిరావు చేసిన కృషి కారణమని పేర్కొన్నారు. కరీంనగర్ సమగ్ర అభివృద్ధికి కృషిచేసిన ఘనత జగపతిరావుకే దక్కుతుందని తెలిపారు. జగపతిరావు ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశానని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజల కు ఎల్లవేళలా అర్ధరాత్రి అపరాత్రి వెన్నంటే ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెప్పారు . ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు చాడకొండ గడ్డం విలాస్ రెడ్డి తిప్పారపు శ్రీనివాస్ వైద్యులు అనిల్ కుమార్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతర ప్రశాంతంగా ముగిసేలా కలిసికట్టుగా కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



కరీంనగర్ టౌన్, జనవరి 24( ప్రజాజ్యోతి) భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమ్మక్క సారలమ్మ మహా జాతరను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, జాతర నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్?చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు.హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన అనంతరం, సమ్మక్క సారలమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా జాతర పోస్టర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం సమ్మక్క సారలమ్మ అని పేర్కొన్నారు. మహిమాన్వితమైన ఈ జాతరకు కరీంనగర్?తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటారని తెలిపారు. ఈ నెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరగనున్న మహా జాతర సందర్భంగా, భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతరలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. జాతర ప్రశాంతంగా విజయవంతంగా పూర్తి అయ్యేలా నిర్వాహకులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఉదయ్, దుగ్గు మహేందర్, గండి శ్యామ్?తో పాటు సమ్మక్క సారలమ్మ సంక్షేమ సంఘం ప్రతినిధులు పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి ప్రవీణ్ బీజేపీలో చేరిక

**ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం**

**29వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా అల్లాడి శోభ ప్రవీణ్ బరిలోకి**

**కోరుట్ల,జనవరి 24 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి ప్రవీణ్ భారతీయ జనతా పార్టీ లో చేరారు. కోరుట్ల పట్టణంలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ అనుప్ రావు నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో అల్లాడి ప్రవీణ్ బీజేపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ...సమాజంపై అవగాహన ఉన్న వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి రావడం వల్ల ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయి. అల్లాడి ప్రవీణ్ లాంటి వ్యక్తులు బీజేపీ బలోపేతానికి దోహదపడతారు అని పేర్కొన్నారు.అల్లాడి ప్రవీణ్ మాట్లాడుతూ,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అదే స్పూర్తితో స్థానిక స్థాయిలో ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో బీజేపీలో చేరాను" అని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల పట్టణం 29వ వార్డు నుంచి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా అల్లాడి ప్రవీణ్ పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆయన చేరికతో 29వ వార్డుతో పాటు కోరుట్ల పట్టణంలో బీజేపీ బలపడనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



కథలాపూర్, జనవరి 24 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని సిరికొండ గ్రామంలో అర్హులైన 88 మంది లబ్ధిదారులకు రూ.88 లక్షలు విలువగల కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, 44 మందికి రూ.15 లక్షల 97 వేలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదని తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ ఇంటింటికి 6 కిలోల సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు 27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అంతకముందు కథలాపూర్ మండల కేంద్రంలో 25వ చర్చ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి, సర్పంచులు శేఖర్, ముదాం రవి, నాగం భూమయ్య , బద్దం మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చిట్యారి మల్లయ్య, పాల్గొన్నారు.

# కేంద్ర నిధులను రాష్ట్ర నిధులుగా చెప్పడం సిగ్గుచేటు

## - కథలాపూర్ మండల బిజెపి నాయకులు



**కథలాపూర్, జనవరి 24(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.కోటి 10 లక్షల నిధులు మంజూరు చేయడంపై బిజెపి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కథలాపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం మంజూరు చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా చెప్పుకుంటూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టడం సిగ్గుచేటు చర్యగా విమర్శించారు. ప్రజలకు నిజాలు తెలియజేయా ల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, రాజకీయ లబ్ధి కోసం నిధుల విషయంలో అసత్యాలు ప్రచారం చేయడం తగదని పేర్కొన్నారు. కేంద్ర నిధులను కథలాపూర్ కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వ నిధులుగా చెప్పడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, చిందం సుధాకర్, సీనియర్ నాయకులు పిడుగు ఆనంద్ రెడ్డి, నాయకులు నరేడ్ల రవి, యువ నాయకులు శివ, శ్రీకర్ సునీల్, రాజం, ప్రసాద్, లక్ష్మి నర్సయ్య, రాజారెడ్డి, ప్రతాప్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్య వివాహ నిషేధ చట్టం, పరిశుభ్రతపై అవగాహన

**బీర్‌పూర్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**



రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జగిత్యాల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ రత్న పద్మావతి ఆదేశాల మేరకు, శనివారం బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఆర్. లావణ్య మరియు కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జ్ కె. పావని పాల్గొని దాదాపు 300 మంది విద్యార్థులకు వివిధ సామాజిక, ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీర్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సబ్బాని రాజు, ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ మండపంకు రూ.20 లక్షల నిధులు మంజూరు

### మంత్రికి గ్రామస్థుల కృతజ్ఞతలు



**బుగ్గారం జనవరి 24(ప్రజాజ్యోతి):** బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ సాంబశివ నాగేశ్వర ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణం కోసం రూ.20 లక్షలు మంజూరు చేయించడంతో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిగారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ మాట్లాడారు. ఫంక్షన్ హాల్ నిర్మాణంతో గ్రామ ప్రజలకు వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించే దుకు సౌకర్యం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, నాయకులు కోడిమ్యాల రాజన్న, తాడెపు లింగన్న, దసర్తి పోసన్న, పోనకంటి కైలాసం, బెజ్జారపు రాజు, పెద్దనవేణి రాగన్న, నక్క శంకర్, పరుమాల సత్తన్న, సమీద్ తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నను దర్శించుకున్న జిల్లా జడ్జి

**బీర్‌పూర్, జనవరి 24 (ప్రజాజ్యోతి):**



బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని జగిత్యాల జిల్లా డిస్టిక్ జడ్జి చిట్టూరి రత్న పద్మావతి, సుగాలి నారాయణ వన్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి, కె పావని కోరుట్ల జూనియర్స్ సివిల్ జడ్జి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.లావణ్య శనివారం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన స్వాగతం పలికిన అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. దేవస్థానం అర్చకుల ఒద్దిపర్తి పెద్ద సంతోష్, చిన్న సంతోష్, దేవస్థాన రేనవేషన్ కమిటీ చైర్మన్ బిర్రెని శ్రీనివాస్ , యశోద రమేష్, చెన్న గంగాధర్, యు.రఘు జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది, బీర్ పూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సబ్బాని రాజు పాల్గొన్నారు.

## సూరంపేట బీట్‌లో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ సర్వే

**కొడిమ్యాల,జనవరి 24,(ప్రజాజ్యోతి):**



కొండగట్టు సెక్షన్ పరిధిలో గల సూరంపేట బీట్ లో అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వే ప్రతి నాలుగేళ్లకోసారి జరుగుతుందని జిల్లా అటవీశాఖ అధికారి రవిప్రసాద్ తెలిపారు. ఎఫ్ఆర్ఓ గులాం మొయినొద్దీన్ తో కలిసి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి మూడు రోజులు శాఖాహార జంతువులను తర్వాతి మూడు రోజులు మాంసాహార జంతువులను లెక్కిస్తారని తెలిపారు. అటవీ ప్రాంతంలో మనుబోతు,కొండగొర్రె, ఎలుగుబంటి,దుప్పి తదితర అటవీ జంతువుల ఆనవాళ్లను గుర్తించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని జంతువులకు నీటికొరత లేకుండా సాసర్ పిట్స్ ఏర్పాటు చేయాలని,అగ్ని ప్రమాదాల నుండి అడవులను రక్షించడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మౌనిక,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,బేస్ క్యాంప్ మహేందర్,అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సూర్య చంద్రుల గుట్టపై రథసప్తమి వేడుకలు


**బీర్‌పూర్, జనవరి 24 (ప్రజా జ్యోతి):**



బీర్ పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సూర్య చంద్రుల గుట్ట ఆలయ ప్రాంగణంలో నేడు ఆదివారం రోజున రథసప్తమి వేడుకలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 08:00 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి మధ్యాహ్నం 12:00 గంటల విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది అని రవాణా సౌకర్యం దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం తుంగూర్ బస్టాండ్ నుండి ఆలయ గుట్ట వరకు ప్రత్యేక వాహన సౌకర్యం కల్పించడమైనది. ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ రథసప్తమి వేడుకలకు తుంగూర్ గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఈ వేడుకలను విజయవంతం చేయాలని శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయ కమిటీ (భక్త బృందం), తుంగూర్ అన్నారు.

## సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం

**కొడిమ్యాల,జనవరి 24,(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జాతీయ ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై 2024-25 సంవత్సరానికి సోషల్ ఆడిట్ సిబ్బంది,అన్ని శాఖల అధికారులతో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని ఎంపీడీఓ స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. 24 గ్రామ పంచాయితీ లలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామాలలో లబ్దిదారుల ఇంటికి వెళ్లి ఆడిట్ చేయడం జరుగుతుందని,సంబంధిత అన్ని శాఖల అధికారులు సోషల్ ఆడిట్ సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ సంజీవచారి,ఏపిఓ సతీష్,పంచాయతీ రాజ్ ఏఈ చంద్రశేఖర్,అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ



**జగిత్యాల రూరల్, జనవరి24, (ప్రజాజ్యోతి)** జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ కు పూర్వ విద్యార్థులు కలిసి తాటిపెల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బక్కశెట్టి గణేష్ ,సభ్యుల సహకారంతో జిల్లా పరిషత్ హై స్కూల్ కు గ్రామపంచాయతీ నిధులతో 16500/- రూపాయల విలువైన స్పీకర్ కొని ఇచ్చారు. దీనిని 23 జనవరి 2026 వసంత పంచమి సందర్భంగా పాఠశాల లో పదవ తరగతి 2017-18 సంవత్సరం లో చదివిన వారు పాఠశాలకు సమర్పించారు అలాగే పాఠశాలలో నిర్మించ తలపెట్టిన సరస్వతీ దేవాలయం భూమిపూజ కి విచ్చేసిన ప్రస్తుత సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి చే పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వీరికి ధన్యవాదాలు తెలిపారు